APTEL/2015/65279

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24




# V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com




సంపుటి :9 సంచిక : 196 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 21-12-2022 బుధవారం పేజీలు :4 వెల : రూ.3/-




# అధికారంలో ఉన్నవాళ్లు ప్రజలకు సేవకులు: సీఎం జగన్



**విజయవాడ :** అధికారంలో ఉన్నవాళ్ల ప్రజలకు సేవకులని ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. క్రిస్మస్ సందర్భంగా.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తేనీటి విందు కార్యక్రమం ఏర్పాటు చేసింది. మంగళవారం సాయంత్రం విజయవాడ ఏప్లస్ కన్వెన్షన్‌లో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. "దేవుడు మన నుంచి ఆశించేది ఒక్కటే. అధికారం అనేది అధికారం కాదు. అధికారంలో ఉన్నవాళ్ల ప్రజలకు సేవకులు. ఇంకా ప్రజలకుహొఒదిగి ఉండాలి అని గుర్తు పెట్టుకోవాలి" అని సీఎం జగన్ పేర్కొన్నారు. దేవుడి దయ, ప్రజలందరి చల్లని దీవెనలతో తాను ఈ స్థానంలో ఉన్నానని, ఇంకా గొప్ప సేవ చేసే అవకాశం తనకు ఇవ్వాలని మనసారా కోరుకుంటున్నట్లు ఆయన ఆకాంక్షించారు.

ప్రభుత్వం తరపున ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని, అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారుహొసీఎం జగన్. ఇంకా ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# విదేశాల్లో కొవిడ్ విజృంభణ.. రాష్ట్రాల్ని అప్రమత్తం చేసిన కేంద్రం



**ఢిల్లీ :** ప్రపంచ దేశాల్లో కరోనా మళ్లీ విజృంభిస్తుండటంతో కేంద్రం అప్రమత్తమైంది. చైనా, జపాన్, దక్షిణకొరియా, బ్రెజిల్ వంటి దేశాల్లో కొత్త కేసులు భారీగా వెలుగుచూస్తుండటంతో రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. రోజువారీ పాజిటివ్ కేసుల నమూనాలను జీనోమ్ సీక్వెన్సింగ్‌కు పంపించాలని సూచించింది. దీనివల్ల కొత్త వేరియంట్‌లు ఏవైనా ఉంటే త్వరగా గుర్తించవచ్చని తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలకు లేఖ రాశారు. జపాన్, దక్షిణ కొరియా, బ్రెజిల్, చైనా, అమెరికాల్లో రోజువారీ కరోనా కేసుల సంఖ్య పెరుగుతుండటంతో భారత్‌లో నాలుగో వేవ్ ముప్పు పొంచి ఉందని పేర్కొన్నారు. టెస్ట్-ట్రాక్-ట్రీట్-వ్యాక్సినేషన్-కట్టడి అనే ఐదంచెల వ్యూహంతో భారత్ కరోనా వ్యాప్తిని సమర్థంగా నియంత్రించగలిగిందని తెలిపారు.

ప్రస్తుతం భారత్‌లో వారానికి 1200 కేసులు నమోదవుతుండగా, ప్రపంచవ్యాప్తంగా వారానికి 35 లక్షల కరోనా కేసులు నమోదవుతున్నాయని భూషన్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు ఈ ఏడాది జూన్‌లో కరోనా కట్టడికి కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను ఆయన లేఖలో ప్రస్తావించారు. కొవిడ్ కొత్త వేరియంట్‌ల వ్యాప్తిని కట్టడి చేసేందుకు వీలుగాహొఅనుమానితులకు ముందస్తుగా గుర్తించి, ఐసోలేట్ చేయడం అత్యంత ఆవశ్యకమని సూచించారు.

**నేడు ఆరోగ్యశాఖ మంత్రి కీలక సమీక్ష**

పలు దేశాల్లో కొవిడ్ కేసులు పెరుగుతున్న వేళ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వైరస్‌ను ఎదుర్కొనేందుకు సన్నద్ధతలో భాగంగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ రేపు సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలోఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో పాటు పలువురు వైద్యరంగ నిపుణులు హాజరు కానున్నట్లు సమాచారం.




# ఫేక్‌న్యూస్ వ్యాప్తిపై కేంద్రం కొరడా.. లక్షల్లో సబ్‌స్క్రైబర్స్ ఉన్న యూట్యూబ్ ఛానెళ్లపై నిషేధం

**ఢిల్లీ :** అసత్య వార్తలు, తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే మాధ్యమాలపై కేంద్రం ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతూనే ఉంది. కానీ, కొన్ని యూట్యూబ్ ఛానెళ్లు వార్తా సంస్థల మాదిరి థంబ్‌నెయిల్స్, లొగోలను వాడుతూ నకిలీ సమాచారం వ్యాప్తి చేస్తూనే ఉన్నాయి. తాజాగా, కేంద్రహొప్రభుత్వం గురించి అసత్య వార్తలు ప్రసారం చేస్తోన్న మూడు యూట్యూబ్ ఛానెళ్లను గుర్తించి, నిషేధం విధించినట్లు కేంద్ర సమాచార, ప్రసారహొమంత్రిత్వశాఖ తెలిపింది. న్యూస్ హెడ్‌లైన్స్, సర్కారీ అప్‌డేట్, ఆజ్ తక్ లైవ్ పేరుతో నిర్వహిస్తోన్నఈ మూడు ఛానెళ్లు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నాయని కేంద్రం స్పష్టం చేసింది. వీటికి సుమారు 33 లక్షల మందికిపైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నట్లు తెలిపింది.

ఈ మూడు ఛానెళ్లు ప్రధాని నరేంద్ర మోదీ, సుప్రీం ధర్మాసనం, సీజేఐ, ఈసీ, ఈవీఎంలు, ఆధార్, పాన్‌కార్డ్‌లతోపాటు వివిధహొప్రభుత్వ పథకాల గురించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నాయని కేంద్రం వెల్లడించింది. వీటిపై కేంద్రం



ఆధ్వర్యంలోని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్‌చెక్ విభాగం సుమారు 40 విడతలుగా ఫాక్ట్‌చెక్ నిర్వహించింది. ఈ క్రమంలో ఆయా ఛానెళ్లలో ఉన్న పలు వీడియోలు కేంద్ర ప్రభుత్వ విధివిధానాల గురించి అసత్యాలను ప్రచారం చేస్తున్నాయని గుర్తించింది. దీంతో వాటిపై నిషేధం విధించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది.

ఈ వీడియోలను సుమారు 30 కోట్ల మంది వీక్షించారని ప్రకనటలో పేర్కొంది. భవిష్యత్తులో ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో జరిగేలా సుప్రీం తీర్పు ఇచ్చిందని, బ్యాంక్ ఖాతా లేదా ఆధార్ ఉన్న వారికి ప్రభుత్వం నగదు పంపిణీ చేస్తుందనే తప్పుడు సమాచారాన్ని ఈ ఛానెళ్లు ప్రసారం చేస్తున్నాయని పీఐబీ వెల్లడించింది. ఆయా ఛానెళ్లు ప్రసారం చేసే అసత్య వార్తలు నకిలీవి కాదని వీక్షకులను నమ్మించేందుకు ప్రముఖ టీవీ ఛానెళ్ల లొగోలు, యాంకర్ల ఫొటోలను సైతం ఉపయోగిస్తున్నాయని పేర్కొంది. అందుకే వీటిపై చర్యలు చేపట్టినట్లు తెలిపింది. ఇప్పటికే నకిలీ వార్తలను ప్రసారం చేస్తోన్న సుమారు వందకుపైగా యూట్యూబ్ ఛానెళ్లపై గత ఏడాది కాలంలో కేంద్రం నిషేధం విధించింది. సామాజిక మాధ్యమ సంస్థలు సైతం అసత్య వార్తల ప్రచారాన్ని కట్టడి చేసేందుకు ప్రత్యేకమైన ఫీచర్లను పరిచయం చేస్తున్నాయి.

# మహిళలపై దాడుల్లో యూపీ, బిహార్‌ను మించిపోయిన ఏపీ: కేంద్రం

**ఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్‌లో మహిళలపై అఘాయిత్యాలు ఏటా పెరుగుతున్నాయని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. 2018 నుంచి పోల్చితే 2021 నాటికి ఏపీలో అత్యాచారాలు 22శాతం, దాడులు 15శాతం, మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసులు 31శాతం పెరిగాయని కేంద్ర హోంశాఖ తెలిపింది. ఈ మేరకు లోక్‌సభలో సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర హోంశాఖ



సహాయ మంత్రి అజయ్ మిశ్రా లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. "2018 నుంచి 2021 మధ్య కాలంలో ఏపీలో మహిళలపై 4,340 అత్యాచారాలు, 8,406 ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఉదంతాలు, 18,883 సాధారణ దాడులు జరిగాయి. మహిళలపై జరుగుతున్న దాడుల్లో యూపీ, బిహార్‌ను ఏపీ మించిపోయింది. మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రభాగాన ఉంది" అని అజయ్ మిశ్రా వెల్లడించారు.



# మరపురాని క్షణాలు

ఫుట్‌బాల్ ప్రియుల జ్ఞాపకాలలో డిసెంబర్ 18 నాటి రాత్రి అనేక సంవత్సరాలు గుర్తుండిపోతుంది. 2022 ఫుట్‌బాల్ ప్రపంచ కప్ ఫైనల్ సాగిన తీరు అలాంటిది. ప్రపంచ ఫుట్‌బాల్ సంఘం 'ఫిఫా' సారథ్యంలో నాలుగేళ్ళకోసారి జరిగే ఈ క్రీడా ఉత్సవంలో అర్జెంటీనా, ఫ్రాన్స్‌ల ఫైనల్ వంద కోట్ల పైచిలుకు మందిని తెర ముందు కట్టిపడేసింది. దిగ్గజాలైన 35 ఏళ్ళ మెస్సీ (అర్జెంటీనా), 24 ఏళ్ళ ఎంబాపే (ఫ్రాన్స్)ల మధ్య పోటాపోటీలో నిర్ణీత 90 నిమిషాలు, ఆపై అదనపు సమయాల్లోనూ ప్రత్యర్థులను సమవుజ్జీలుగా నిలిపిన ప్రతి ఘట్టం కుర్చీ అంచున కూర్చొని చూసేలా చేసింది. చివరకు పెనాల్టీ షూటౌట్‌లో 4%--%2 గోల్స్ తేడాతో అర్జెంటీనా, ఫ్రాన్స్‌నుఓడించడంతో ఉద్విగ్నత ముగిసింది. అయితే, ఈ 2022 విశ్వక్రీడా కిరీట పోరాటంపై చర్చ మాత్రం ఇప్పుడప్పుడే ఆగదు.

అర్జెంటీనా కెప్టెన్ మెస్సీ అనేక ఏళ్ళుగా తనను ఊరిస్తున్న స్వప్నాన్ని సాకారం చేసుకున్నారు. 1986 తర్వాత 36 ఏళ్ళకు తమ దేశానికి మరోసారి ప్రపంచ కప్ తెచ్చిపెట్టి, నవతరం క్రీడాభిమా నుల్లో తమ దేశానికే చెందిన మునుపటి ఫుట్‌బాల్ మాంత్రికుడు డీగో మారడోనాను మరిపించారు. తమ దేశం సాధించిన ఈ 3వ వరల్డ్ కప్ ట్రోఫీని చిరకాలం గుర్తుంచుకొనేలా చేశారు. ఫుట్‌బాల్ క్రీడాచరిత్రలో 5 వరల్డ్ కప్‌లలో పాల్గొన్న ఆరుగురు ఆటగాళ్ళలో ఒకడిగా నిలిచారు. ఏకంగా 4 ఛాంపియన్స్ లీగ్స్ సహా అనేక ఘనతలు సాధించినా, వరల్డ్‌కప్ ట్రోఫీ మాత్రం చిరకాలంగా మెస్సీకి అందకుండా ఊరిస్తూ వచ్చింది. 2014లో ఆఖరి దాకా వెళ్ళినా, ఆ కలను నెరవేర్చుకోలేకపోయారు.

ఇప్పుడా లోటు భర్తీ చేసుకోవడమే కాక, ఈ వరల్డ్ కప్‌లో ప్రతి నాకౌట్ గేమ్‌లోనూ గోల్ చేసిన అరుదైన ఆటగాడయ్యారు. ఒకటీ రెండు కాదు... 13 వరల్డ్ కప్ గోల్స్ చేసి, దిగ్గజ ఆటగాడు పీలేను సైతం అధిగమించారు. ఫిఫా వరల్డ్ కప్‌లో 2 సార్లు గోల్డెన్ బాల్ ట్రోఫీని గెల్చిన ఏకైక ఆటగాడనే ఖ్యాతి గడించారు. గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ (జీఓఏటీ) పట్టానికి అర్హుడినని నిరూపించారు. పీలే, మార డోనా తర్వాత సరికొత్త ప్రపంచ ఫుట్‌బాల్ దేవుడిగా అవతరించారు. ఫైనల్‌లో హ్యాట్రిక్ గోల్స్‌తో రికార్డు సృష్టించినా, గాయాల బారినపడ్డ ఫ్రాన్స్‌కు కిరీటం కట్టబెట్టలేకపోతేనేం... 23 ఏళ్ళ ఎంబాపే కోట్లాది జనం మనసు గెలిచారు. ప్రపంచం కళ్ళప్పగించే మరో సాకర్ స్టార్ అనిపించుకున్నారు.

కాలం మారింది. తాజా ప్రపంచ కప్ పోటీలు పాత కథను చెరిపేశాయి. వివిధ జట్ల మధ్య అంతరాన్ని చెరిపేశాయి. మరుగుజ్జులని అంతా భావించిన ఆసియా, ఆఫ్రికా ప్రాంత జట్లు ఆకలి గొన్న పులుల లాగా మైదానంలో ప్రత్యర్థి జట్లను వేటాడి, విజయాలు సాధించాయి. ప్రపంచంలో 80 శాతం జనాభా నివసించే ఈ ప్రాంత జట్లు విశ్వవేదికపై ఫేవరెట్లు కాదని అందరూ భావించినా, అగ్రస్థానంలోకి దూసుకొచ్చాయి. ఈ సాకర్ పోరాటంలో జపాన్ జట్టు 2014, 2010 వరల్డ్ ఛాంపి యన్స్ జర్మనీ, స్పెయిన్‌లను ఓడించి, ఆశ్చర్యపరిచింది. నరాలు తెగే ఉత్కంఠలోనూ స్థిమితంగా ఉంటూ, పూర్తి భిన్నమైన ఆట తీరు చూపడం జపాన్ జట్టు ప్రధాన కోచ్‌నే అబ్బురపరిచింది.

ఒక్క జపానే కాదు... మొరాకో, సెనెగల్ లాంటి అనేక ఇతర నాన్ ఫేవరెట్ జట్లూ, బలమైన యూరోపియన్ జట్లకు చెమటలు పట్టించాయి. సెమీస్‌కు చేరిన తొలి ఆఫ్రికన్ దేశంగా మొరాకో చరిత్ర సృష్టించింది. ఆసియా, ఆఫ్రికా ప్రాంత జట్లు టైటిల్ విజేతలు కాకపోతేనేం, తమను ఇక తేలిగ్గా తీసుకోవడానికి వీల్లేదని చాటాయి. ఇంకా అనేక ఆశ్చర్యాలకు ఖతర్‌లో సాగిన ఈ 2022 వరల్డ్ కప్ వేదికైంది. జగజ్జేత అర్జెంటీనా సైతం సౌదీ అరేబియా చేతిలో, రన్నరప్ ఫ్రాన్స్ జట్టు ట్యునీసియా చేతిలో మట్టికరిచాయి. టోర్నమెంట్‌కు ముందు ఫేవరెట్లుగా భావించిన బెల్జియమ్, జర్మనీ, డెన్మార్క్‌లు మధ్యలోనే ఇంటి ముఖం పట్టాయి. అయితే, ఆద్యంతం వినోదానికి కొరవ లేదు. అదే సమయంలో స్వలింగ సంపర్కుల ఆకాంక్షలపై షరతులు, వేదికగా నిలిచిన ఖతార్ మానవ హక్కుల రికార్డులపై విమర్శలు, వివాదాలూ లేకపోలేదు.

ప్రపంచమంతటి లాగే భారత్‌లోనూ సాకర్‌పై ఆసక్తి అపారం. మన దేశంలో 1982లో వరల్డ్ కప్ ఫుట్‌బాల్ ప్రత్యక్ష ప్రసారాలు మొదలయ్యాయి.

యాంటెన్నాలతో, చుక్కలు నిండిన బ్లాక్ అండ్ వైట్ టీవీలే మహాప్రసాదంగా ప్రపంచ శ్రేణి ఆటగాళ్ళ ఆటను తొలిసారి తెరపై సామాన్యులు చూశారు. ఆ దెబ్బకు అప్పుడే బెంగుళూరులో జరుగుతున్న ఐటీఐ, హెచ్‌ఏఎల్ లాంటి అగ్రజట్ల మధ్య ఫుట్ బాల్ లీగ్ మ్యాచ్‌లకు స్టేడియమ్‌లు నిండిపోయాయట. నిజానికి, బెంగాల్, కేరళల్లో సోకర్‌పై పిచ్చి ప్రేమ ఆది నుంచీ ఉన్నదే. ఈసారీ దేశంలో టీవీని దాటి, 11 కోట్ల మందిపైగా వీక్షకులు యాప్‌ల ద్వారా డిజిటల్‌గా ఈ వరల్డ్ కప్ చూశారు. డిజిటల్ వ్యూయర్‌షిప్‌లో ఇది ఓ రికార్డ్. ఇంతగా ప్రేమి స్తున్న ఆటకు ప్రభుత్వ ప్రోత్సాహమెంత? విశ్వవేదికపై కనీసం క్వాలిఫై కాని మన ఆట తీరేంటి?

ఈ వరల్డ్ కప్ ఫైనల్ దెబ్బతో 1998లో స్థాపించిన గూగుల్ సెర్చ్‌లో గత పాతికేళ్ళ చరిత్రలో ఎన్నడూ లేనంతటి రద్దీ ఆదివారం ఏర్పడింది.

ఫైనల్ విశేషాలు ఎప్పటికప్పుడు తెలుసుకొనేందుకు జనం ఆతురత చూపారు. క్రికెట్ లాంటివెన్ని ఉన్నా, ప్రపంచం మొత్తాన్నీ ఉర్రూతలూపేది ఫుట్‌బాల్ అనేది అందుకే. అదే సమయంలో క్రీడాస్ఫూర్తిని పెంచాల్సిన ఆటలో ఫలితాలు వచ్చాక గ్రూప్ దశలో, ఫైనల్ తర్వాత ఫ్రాన్స్ సహా వివిధ దేశాల్లో విధ్వంసాలు రేగడం విషాదం. మారాల్సిన వికృత నైజానికివి నిదర్శనం. ఏమైనా, ఇవన్నీ 2026లో వచ్చే వరల్డ్ కప్‌కు పాఠం కావాలి. వర్ణాలు, వర్గాలకు అతీతంగా ఫుట్‌బాల్ గెలవాలి. వట్టి మెస్సీ, ఎంబాపేల నామ జపం కన్నా అది ముఖ్యం.

# ఏసుక్రీస్తు బోధనలు నేటికీ ప్రపంచానికి ఎంతో అవసరం : మంత్రి జోగి రమేష్



**(వి న్యూస్ మచిలీపట్నం) :** ప్రతి ఒక్కరూ క్రీస్తు ప్రేమను కలిగి ఉన్నప్పుడే అదే నిజమైన క్రిస్మస్ అవుతుందని, ఏసుక్రీస్తు బోధనలు నేటికీ ప్రపంచానికి ఎంతో అవసరమని, విశ్వవ్యాప్తంగా జరిగే అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. మచిలీపట్నం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మధ్యాహ్నం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ నిర్వహించిన క్రిస్టమస్ హై - టీ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత బైబిల్ లోని పవిత్ర వచనాలను పాస్టర్ వాల్టర్స్, థామస్ అబ్రహం రెవరెండ్ సుకుమార్ లు చదివి వినిపించారు. క్రిస్మస్ ఆరాధన గీతాలను గిటారిస్ట్ సాల్మన్ రాజు, కీబోర్డు ప్లేయర్ తెన్నెల సామ్యూల్, రితం ప్యాడ్స్ నిరీక్షణల వాయిద్య సహకారంతో ఎల్ ఈ ఎఫ్ చర్చ్, నోబుల్ ప్యారిష్ యువతీ యువకులు ఎంతో శ్రావ్యంగా అలపించారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ క్రిస్మస్ సందేశాన్ని వివరిస్తూ, ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహిస్తుందన్నారు. యేసు ప్రభువు జననం ఈ సర్వ సృష్టికి ఒక ఆశాకిరణమని కొనియాడారు. ఆ యేసయ్య దీవెనలు మీ అందరి ప్రార్థనలు కారణంగానే ప్రజలకు మేలు చేయాలనే దైవ గుణాలున్న జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. అందుకే ఆయనలో ఏసుక్రీస్తులోని శాంతి సహనం క్షమాగుణం పేదల పట్ల కనికరం ప్రస్ఫుటంగా కనపడుతున్నాయన్నారు. పవిత్ర బైబిల్ లోని దేవుని వచనాలను తుచ తప్పకుండా ఆచరిస్తున్న ముఖ్యమంత్రికి దేవుని దీవెనలు మెండుగా ఉన్నాయన్నారు. తాను చిన్నప్పుడు సండే స్కూల్ కి వెళ్లేవాడిని, తన భార్య క్రైస్తవ విశ్వాసి అని ఆమె ప్రార్థనలు కారణంగా తాను ఈ స్థితికి చేరుకున్నట్లు పలువురి హర్షధ్వానాల మధ్య మంత్రి జోగి రమేష్ సాక్ష్యం చెప్పారు. ఇంటి నుంచి వెలుపలకు వచ్చేటప్పుడు తనని కనీసం రెండు నిమిషాలైనా ప్రార్థన చేసుకోని అప్పుడు వెళ్ళమని ఆమె కోరుతుందని మంత్రి చెప్పారు. మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బైబిల్ ను క్షుణంగా చదివారని, క్రీస్తులోని కనికర సంపన్నత్వం ఆయనను కదిలించిందని, కనుకనే నిరుపేదల కోసం ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ వివరించారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ, తాను యువకుడిగా ఉన్నప్పుడు మచిలీపట్నం ముస్తాఖాన్ పేటలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనే వాడినని గుర్తు చేసుకున్నారు. క్రీస్తులోని దయాగుణం, పేదల పట్ల కనికరం, త్యాగ లక్షణాలు ఎవరినైనా ఆకర్షిస్తున్నారు. మన దేశం లౌకికవాద లక్షణాలు కలిగిందని, అన్ని మతాలకు సమాన హక్కులు, స్వేచ్ఛ స్వాతంత్ర్యం ఉన్నాయన్నారు. మతమౌఢ్యం తలకెక్కిన ఏ లూసిఫర్ అయినా క్రైస్తవులను ఇబ్బంది కలిగిస్తే వారు తనను నేరుగా సంప్రదించాలన్నారు. వారికి తన మద్దతు ఉంటుందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే క్రిస్మస్ పండగన్నారు. జిల్లాలోని క్రైస్తవ సోదరీ సోదరలకు క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పారు. స్థానిక మల్కాపట్నానికి చెందిన లెమన్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ సంఘ కాపరి డాక్టర్ తంటేపూడి ప్రభాకర్ మాట్లాడుతూ, అందరూ కోరుకొనేది శాంతి అని, శాంతి కోపాన్ని, ద్వేషాన్ని తగ్గిస్తుందన్నారు. యేసు మార్గంలో నడవడం గొప్ప విధానమన్నారు. మతాల పేరుతో కొట్టుకోవడం మూర్ఖత్వమన్నారు. ఎదుటి వారికి సహాయం చేయడమే అసలైన క్రిస్టియన్ తత్వం అని చెప్పారు. కష్టాలలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఒక గొప్ప విషయమన్నారు. ఏసుక్రీస్తు పుట్టుక ఒక గొప్ప చరిత్రని, క్రీస్తు పూర్వం క్రీస్తుశకం ఆయన జన్మ ద్వారానే ఏర్పడ్డాయిన్నారు. సర్వ మానవాళి అందరూ సత్ప్రవర్తనతో సోదర భావంతో శాంతి సౌభ్రాతృత్వంతో మెలగాలన్నారు నాటారు అనంతరం కేండిల్స్ వెలిగించి క్రిస్మస్ కేక్ ను మంత్రి జోగి రమేష్ కట్ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఆవరణలో మొక్కలు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, ఏఎస్పీ రామాంజనేయులు, జిల్లా రెవిన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు, మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ సలార్ దాదా, క్రిస్టియన్ మైనార్టీ బోర్డు సభ్యులు జక్కుల ఆనందబాబు, మచిలీపట్నం 12వ డివిజన్ ఇంచార్జ్ బందెల థామస్ నోబుల్, కో ఆప్షన్ సభ్యులు బేతపూడి రవి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు పరిశుద్ధ రాజు జిల్లాలో పలు ప్రాంతాల నుండి క్రైస్తవ మత పెద్దలు పాస్టర్లు తదితర పాస్టర్లు, జిల్లాకి చెందిన పలు శాఖల అధికారులు, క్రైస్తవ విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయం సమాజానికి శ్రేయస్కరం.....

## - తిరుపతి వ్యవసాయ పరిశోధనా స్థానం యువ శాస్త్రవేత్త ...డా॥భార్గవ రామి రెడ్డి



**(వి న్యూస్ నెల్లూరు):** రైతులు భూముల సేద్యం ఎరువులు ,క్రిమిసంహారక మందులు విరివిగా వాడడంతో భవిష్యత్ లో ప్రాణాంతకంగా పరిణమించి పెట్టుబడి భారంతో రైతులు , కాలుష్యంతో భూమి, అనారోగ్యాలతో ప్రజలు మరింత అంధకారంలోకి నెట్టివేయబడే ప్రమాదం ఉందని తిరుపతి వ్యవసాయ పరిశోధనా స్థానం యువ శాస్త్రవేత్త డా.భార్గవ రామి రెడ్డి రైతులకు సూచన ప్రాయంగా తెలియజేస్తున్నారు. ఎరువులు క్రిమిసంహారక మందులను పంట పొలాలలో వ్యవసాయ క్షేత్రాలలో గుప్పించకుండా పంటలు పండిన దాఖలాలే లేవు. ఇటీవలి కాలంలో సేంద్రీయ వ్యవసాయం అక్కడక్కడ కనిపిస్తున్నప్పటికీ అధిక దిగుబడి కోసం అలవాటు పడిన రైతులు వాటితో సహజీవనం లేకుండా బ్రతకలేకపోతున్నారు. ఇది అత్యంత విషాదకరమైన విషయం గా పరిణమించినది. అత్యధిక రసాయనిక పదార్థాల వినియోగంతో భూమి కాలుష్యమై , నేల తన సారవంత లక్షణాన్ని కోల్పోతుందని తెలియజేస్తున్నారు రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడకంతో అన్ని అనర్థాలే అని తెలిసి కూడా ఏదో తెలియని అవ్యక్త భావనకు లోనై, అనుకరణకు తలపడి , వాటి వాడకాన్ని మానుకుంటే ఏదో కోల్పోయినట్లు రైతులు భ్రమ పడుతున్నట్ల తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. విష పలాల నుండి విముక్తి పొందడానికి, మనిషిని కలుషితం కాకుండా చూడడానికి, భూమి సారాన్ని భావితరాలకు తిరిగి అందించడానికి, ఆరోగ్యకరమైన భోజనాన్ని దేశ ప్రజలకు సమకూర్చ డానికి ప్రత్యామ్నాయ విదానాలను సేంద్రీయ వ్యవసాయం వైపు చూపాల్సిన అవసరం ఉందని డా.భార్గవరమిరెడ్డి అభిప్రాయపడుతున్నారు. అధిక దిగుబడి కి ఎరువులు, రోగాల బారిన పడకుండా పురుగు మందుల వినియోగం పెరగడంతో భూసారము క్రమంగా తగ్గి భూమి విషపూరితమయ్యే పరిస్థితి ఉంది. పంట మార్పిడి విధానం ద్వారా భూములలోని సహజ సారాన్ని రక్షించే బదులు రైతులు సులభంగా పండించే క్రమంలో ఎరువులు పురుగుమందుల పైన విపరీతంగా ఆధారపడి దిగుబడి విషయంలో కొంత పురోగతి సాధించవచ్చు కానీ నేల సారవంత స్థితిని కోల్పోయి ఉప్పు నేలలుగా మారడాన్ని మనం గమనించాలి. నాలుగైదు దశాబ్దాలకు పూర్వం కేవలం రైతులు దుమ్ము ,దూళి, పేడ , చెత్తాచెదారం వంటి సేంద్రీయ ఎరువులను పొలాలలో చల్లుకొని ఆకు అలము కలుపుకొని భూమిని సారవంతం చేసుకుని పంటలు పండించిన కారణంగా వారికి పెట్టుబడి భారం పడలేదు . భూమి సహజత్వాన్ని కోల్పోలేదు .పంట దిగుబడి ఆశించిన స్థాయిలో లేకపోయినా ఆరోగ్యకరమైన పంటను ఆరోజు మనం అనుభవించినాము . తిరిగి తిరిగి పంట వేయడంతో పాటు, పంటల మార్పిడి విధానాన్ని కూడా అనుకరణ ద్వారా ఆనాడు అవలంబించిన విధానాన్ని మనం ఒకసారి మననం చేసుకోవచ్చు . శాస్త్రీయ విధానం అభివృద్ధి , హరిత విప్లవము కొన్ని ఆవిష్కరణలు చేసినా అభివృద్ధి ముసుగులో అనర్థాలు జరగడాన్ని కూడా మనం గ్రహించకపోతే భావితరానికి ఆరోగ్యకరమైన భారతాన్ని అందించలేమనేది నగ్నసత్యం. ఆ కాలంలో పరిసరాలు కూడా పశువుల పేడ ఇతర పదార్థాలతో ఆరోగ్యంగా పరిశుభ్రంగా ఉన్న విషయం కాదనలేము. అయినప్పటికీ ఇటీవల కొంతమంది రైతులు సేంద్రీయ విధానం వైపు మొగ్గుచూపడాన్ని కారు చీకట్లో కాంతిరేఖగా మనం గ్రహిస్తే ఈ విధానాన్ని అనుకరించే కొత్త ఆలోచనలను అభివృద్ధి చేసినప్పుడు తప్పకుండా సేంద్రియ విధానంలో విష ఫలితాలకు దూరంగా కొత్త విలువలతో కూడిన సేద్యాన్ని సాధ్యం చేయడం అసాధ్యం ఏమీ కాదు . ఈ విషయాన్ని రైతులందరూ మనస్ఫూర్తిగా నిబద్ధతగా పాటించగలిగితే తమ పెట్టుబడిని తగ్గించుకోవచ్చు . భూమిని కాపాడవచ్చు. ప్రజలకు ఆరోగ్యకరమైనటువంటి పంటను అందించి అన్నదాత అనే పేరును సార్థకం చేసుకోవచ్చు.మితిమీరినటువంటి ఎరువులు పురుగుమందుల వినియోగంతో భవిష్యత్తులో వ్యవసాయం మరింత సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదంలో ఉన్నదని, సేద్యం తీవ్రమైన సంకట పరిస్థితుల్లోకి నెట్టివేయబడవచ్చు అని వ్యవసాయ శాస్త్రవేత్తలు చేస్తున్న హెచ్చరికలను చెవిన పెట్టవలసిన బాధ్యత ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, వ్యవసాయ రంగ నిపుణులు, పాలకులు , ఆరోగ్య నిపుణుల పైన ఉన్నది. ముఖ్యంగా ఎరువు ల వినియోగం గనుక మించిపోయినట్లయితే భూసారం దెబ్బ తినడంతో పాటు, భూమిలోని వాస్తవ పోషకాలు కనుమరుగై, వాటి స్థానంలో ఉప్పు నేలలుగా మారే ప్రమాదం ఉన్నది. దాని కారణంగా సేంద్రీయ పదార్థము, హ్యూమస్, ప్రయోజనకరమైనటువంటి క్రిమి కీటకాలు , వివిధ జంతువృక్ష జాతులు, మొక్కల పెరుగుదల కుంటుపడే ప్రమాదం ఉందని చేస్తున్న హెచ్చరిక పెడచెవిన పెట్టకూడదు కదా! దాని కొనసాగింపుగా ప0 టలు అనేక రోగాల బారిన పడి, గ్రీన్ హౌస్ వాయువులు అధికంగా విడుదలై పర్యావరణ కాలుష్యం మితిమీరితే వ్యవసాయ రంగానికి శస్త్ర చికిత్స కూడా పనిచేయకపోవచ్చు...ఈ అసమతుల్యత ప్రకృతి వినాశనానికి దారి తీసే అవకాశం ఉంటుందని ఇప్పటినుండే ప్రత్యామ్నాయ విధానాల వైపుగా రైతులు వెళ్లాలి .ప్రజలు సహకరించాలి .పాలకులు శాస్త్రవేత్తలు ప్రత్యామ్నాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందివ్వాలి. అప్పుడు మనము నమ్మిన భూమి మన విశ్వాసాన్ని కాపాడుతుంది . భూసారం పది కాలాలపాటు నిలబడి ప్రకృతి సమతుల్యత మనలను రక్షిస్తుంది. .అడవులను రక్షిస్తే మనలను రక్షించినట్లు వ్యవసాయాన్ని కలుషితం కాకుండా రక్షించుకుంటే భావితరాలకు కూడా రక్షణ నిస్తుందని తిరుపతి వ్యవసాయ పరిశోధనా స్థానం యువ శాస్త్రవేత్త డా.భార్గవ రామి రెడ్డి రైతులకు తెలియజేస్తున్నారు. డా.సి.భార్గవరామిరెడ్డి సొంత గ్రామం మర్రిపాడు మండలం పడమటి నాయుడు పల్లి కావడం గమనార్హం.

# అమెరికాలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు అభినందనీయం



**(వి న్యూస్ బంటిమిల్లి):** కారణజన్ముడు, కలి యుగ పురుషుడు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న మన తెలుగు నార్త్ అమెరికన్ సీమాంధ్ర అసోసియేషన్ నాసా వారికి అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి బొల్లా వెంకన్న అభినందనలు తెలిపారు. అమెరికాలో నగర నడిబొడ్డున బహిరంగ ప్రదేశంలో పర్మిషన్ ఇచ్చిన నగర మేయర్ గౌరవనీయులు సామ్ జోష్ కి, ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తున్న సినీ నిర్మాత డిజె విశ్వ ప్రసాద్ కి అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘాల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆరోగ్య మిత్రలకు, టీం లీడర్లకు నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్

**(వి న్యూస్, మచిలీపట్నం):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఔట్సోర్సింగ్ లో ఎంపిక కాబడిన 18 మంది ఆరోగ్య మిత్రులకు ముగ్గురు టీం లీడర్లకు జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి వైద్యాధికారులతో కలిసి మంగళవారం కలెక్టరేట్లో నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తు అంకితభావంతో



పనిచేయాలని సూచించారు. ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రభుత్వం నిరుపేదలకు కార్పొరేట్ తరహా వైద్యం అందించుటకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. నిరుపేదలకు సరైన మార్గదర్శకం చేసి ఆరోగ్యశ్రీ పథకం వర్తింపజేసేటట్లుగా చూడాలని వారికి సూచించారు. ఉమ్మడి కృష్ణా పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన చోట్ల వీరి సేవలు వినియోగించుకోవడం జరుగుతుందన్నారు.

# తవిసపూడి గ్రామంలో ఇదేం కర్మ రాష్ట్రానికి

**(వి న్యూస్ తవిసపూడి):** జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశంతో పోలీస్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు నాయకత్వంలో మంగళవారం న తవిసపూడి గ్రామంలో ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమం లంకే శేషగిరిరావుహొక్లస్టర్లో ముఖ్య అతిథులు



పార్లమెంట్ కమిటీ రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, యూనిట్ ఇంచార్జ్ మెండు భానుమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు కుంచె నాని, ఒకటవ యూనిట్ ఇన్చార్జ్ మీనవల్లి నాగేశ్వరరావు, శ్రీపతి నాంచారయ్య , తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

# ఇదేం ఖర్మ మన వ్యాపారస్తులకు కార్యక్రమం

**(వి న్యూస్ మచిలీపట్నం):** మచిలీపట్నం నగరంలో స్థానిక కోనేరు సెంటర్లో తెలుగు వాణిజ్య విభాగం మచిలీపట్నం నియోజకవర్గం వారి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన వ్యాపారస్తులకు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు పోలిటి బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పాల్గొన్నారు వారితో పాటు నియోజకవర్గ తెలుగు వాణిజ్య విభాగం అధ్యక్షులు




సుంకర యేసు, మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, నగర అధ్యక్షులు ఇలియాస్ షా షా , కార్పొరేటర్లు మారకని సమతా కీర్తి, అన్నం ఆనంద్, జంటకుర్తి సుధాకర్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మరకాని పరబ్రహ్మం, తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురుకులాల్లో గంజాయి కలకలం

**(వి న్యూస్ మార్కాపురం) :** ప్రకాశం జిల్లా పర్చూరు ఎస్ టి గురుకులాల్లో గంజాయి, మందు కలకలం. 10 క్లాస్ విద్యార్థులు గంజాయి, మందు తాగుతున్నారు అని 7 క్లాస్ విద్యార్థి ప్రిన్సిపాల్ కి చెప్పాడని చావా కొడుతున్న 10 క్లాస్ విద్యార్థి.దీనిపై సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# తెలుగుదేశం బీసీ విభాగం జోన్ 4 కోఆర్డినేటర్‌గా తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్



**(వి న్యూస్ గుంటూరు) :** తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం జోన్ 4 కోఆర్డినేటర్ గా తాడి బోయిన చంద్రశేఖర్ యాదవ్ నియమించడం జరిగినది రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తాడి బోయిన చంద్రశేఖర్ యాదవ్ కు బీసీ విభాగం జోన్ 4 కోఆర్డినేటర్ గా అదనపు బాధ్యతలు ఇవ్వడం జరిగినది పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని బీసీలకు ఎప్పుడు తెలుగుదేశం పార్టీ బీసీల పక్షపాతి అని బలహీన వర్గాల ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు పాటుపడుతుందని ఈ సందర్భంగా చంద్రశేఖర్ యాదవ్ తెలిపారు అలాగే ఈ బాధ్యతలు ఇచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు కి బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర పాలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్ మాజీ మంత్రి పరిటాల సునీత యువనేత పరిటాల శ్రీరామ్ బాబుగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వృద్ధులకు అన్నదానం



**(వి న్యూస్ పొన్నూరు) :** మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ , వెంకట్ మహేశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ విజయవాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఇంటూరి రామయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో , అమ్మ సేవా నిలయం విద్యానగర్ వృధాశ్రమం లో రైల్వే స్టేషన్ దగ్గర అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమా శంకర్ గుడివాడ పవన్ పుట్ల శ్యాం ప్రసాద్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి ఆధ్వర్యంలో

# ఆరవ వారం యాచకులకు అన్న ప్రసాదం వితరణ



**(వి న్యూస్ హనుమాన్ జంక్షన్) :** సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి హెల్పింగ్ హాండ్స్ కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం యాచకులకు, అనాధలకు , వృద్ధులకు అన్నదాన వితరణ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం హనుమాన్ జంక్షన్ లో ఆరవ వారం నూకల రామకృష్ణ వారి ఆర్థిక సౌజన్యంతో జంక్షన్ నాలుగు రోడ్ల వెంబడి తిరిగి యాచకులకు, అనాధలకు , వృద్ధులకి ఒక్కొకరి వద్దకు వెళ్లి అన్న ప్రసాదం ప్యాకెట్లు వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు కోట సురేష్ మాట్లాడుతూ దాతల సహకారంతో ఈ అన్నదాన వితరణ కార్యక్రమం నిత్యం కొనసాగిస్తామని ఇదే కాకుండా మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఇంకా చేస్తాము అని స.హ చట్టం 2005 పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అని తెలియజేశారు. కార్యక్రమంలో సమితి సభ్యులు తిరుమల శెట్టి రవి, కాలి కిరణ్ బాబు, అబ్దుల్ రహమతుల్లా, నూకల శ్రీకాంత్, కాంపాటి ప్రసాద్, ఆకుల రాము, రాజా రమేష్, కోట యశ్వంత్ పాల్గొన్నారు.

# పౌరసత్వ సవరణ చట్టాన్ని దొడ్డిదారిన అమలుకు పూనుకున్న మోడీ ప్రభుత్వం!

## పి జె జేమ్స్, ప్రధాన కార్యదర్శి సిపిఐ (ఎం.ఎల్ )రెడ్ స్టార్



**(విన్యూస్, న్యూఢిల్లీ):** మోడీ ప్రభుత్వ పాలన దొడ్డి దారిన పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేయడం ప్రారంభించడంతో భారతదేశం లౌకిక దేశంగా మిగులుతుందా? అనేది యావత్ ప్రజానీకం ఆలోచించాలి. 3 దేశాల (పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ ,బంగ్లాదేశ్) నుండి హిందువులు, సిక్కులు, పార్సీలు, క్రైస్తవులు, బౌద్ధులు , జైనులు – కేవలం 6 ముస్లిమేతర వర్గాలకు భారతీయ పౌరసత్వ మార్గాన్ని తెరవడం ద్వారా ముస్లింలను మినహాయించి మోడీ ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టాన్ని (సిఏఏ) పూర్తిగా మినహాయించి అమలు చేయడం ప్రారంభించింది. అదే పంథాలో, ఐక్యరాజ్యసమితి( యు ఎన్) ప్రకారం, రోహింగ్యాలతో సహా ముస్లిం శరణార్థులను "అత్యంత పీడిత మైనారిటీ"గా గుర్తించి, వారిని బంగ్లాదేశ్‌కు పంపించడానికి తీవ్రమైన చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. వలసదారుల బస (ఉండటాన్ని)ను చట్టబద్ధం చేసిన 2015 పౌరసత్వ నిబంధనల సవరణ ప్రకారం , వారి పాస్‌పోర్ట్‌ల గడువు ముగిసిన తర్వాత కూడా పాస్‌పోర్ట్ చట్టం ,హావిదేశీయుల చట్టంలోని నిబంధనల నుండి వారిని మినహాయించినట్లు పాలనా యంత్రాంగం ఈ చర్యను క్లెయిమ్ చేస్తూ పేర్కొన్నప్పటికీ , ఇది పాక్షిక అమలుతో సమానం.హాపౌరసత్వ సవరణ చట్టం (సిఏఏ)2019 ప్రకారం చట్టవిరుద్ధమైన లేదా పత్రాలు లేని 6 ముస్లిమేతర మతాలకు ప్రత్యేకంగా పౌరసత్వాన్ని మంజూరు చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విధంగా, పౌరసత్వ సవరణ చట్టాని (సిఏఏ)కి వ్యతిరేకంగా ప్రజలలో పెల్లుబుకుతున్న ఈ అసంతృప్తిని దృష్టిలో ఉంచుకున్నట్లైతే, ఏ క్షణంలోనైనా మంటలు పెనుమంటలుగా చెలరేగవచ్చుబీ పౌరసత్వ సవరణ చట్టం( సిఏఏ) ఇంకా అమలులో లేదని ఒకవైపు పేర్కొంటూనే, మోడీ ప్రభుత్వం 2015 పౌరసత్వ సవరణ నిబంధనల ముసుగులో ఇంకొక ప్రక్క వేగంగా దొడ్డి దారిన అమలు చేయడం ప్రారంభించింది అనటంలో సందేహం లేదు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్– భారతీయ జనతా పార్టీ తన అంతిమ లక్ష్యం హిందూ దేశం గా భారతదేశాన్ని మార్చటంలో భాగంగా, అటువంటి ఎత్తుగడలో భాగంగా ఇటీవలి కాలంలో ముస్లిం మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని వారిపై హిందుత్వ దూషణల పరంపరతో పాటు ఈ హేయమైన చర్యను కూడా మనం అధ్యయనం చేయాలి. భారత కమ్యూనిస్టు పార్టీ( మార్క్సిస్టు –లెనినిస్టు) రెడ్ స్టార్ దొడ్డి దారిన పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేయడాన్ని నిశ్చయంగా ఖండిస్తున్నది. భారతదేశ లౌకిక స్వభావాన్ని పూర్తిగా దెబ్బతీసే ఈ నయాఫాసిస్ట్ చర్యను ప్రతిఘటించాలనిహా,హాఓడించాలని ప్రగతిశీల–ప్రజాస్వామ్య శక్తులు, శ్రామిక ప్రజలు, అణచివేతకు గురైన వారందరికీ పిలుపునిస్తున్నది.

# రావి ఆధ్వర్యంలో విస్తృతంగా టీడీపీ కార్యక్రమాలు

## - పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులు

## - గుడివాడలో "ఇదేం ఖర్మ రాష్ట్రానికి" అనూహ్య స్పందన



(వి న్యూస్ గుడివాడ) : తెలుగుదేశం పార్టీ గుడివాడ నియోజకవర్గం ఇన్ఛార్జి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మంగళవారం కృష్ణాజిల్లా గుడివాడ లో విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా స్థానిక టీడీపీ కార్యాలయంలో రావి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య తదితరులు విచ్చేసి రావి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో రావి పుట్టినరోజు కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు పంచారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర, కొనకళ్ళ నారాయణ తదితరులు మాట్లాడుతూ గుడివాడలో తెలుగుదేశం పార్టీ పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రావి మరిన్ని పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పార్టీ శ్రేణులు రావి, కొల్లు, కొనకళ్ళలను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ముళ్ళపూడి రమేష్ చౌదరి, శొంఠి రామకృష్ణ, కంచర్ల సుధాకర్, సుబ్రహ్మణ్యేశ్వరరావు, పోలాసి ఉమామహేశ్వరరావు, ఆర్ వేణు తదితరులు పాల్గొన్నారు. గుడివాడ పట్టణం రాజేంద్రనగర్ లోని జీవీ పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్లో జరిగిన తానా ఫౌండేషన్ కార్యక్రమంలో మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, తానా ఫౌండేషన్ చైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ, తానా అధ్యక్షుడు లావు అంజయ్యచౌదరిలతో కలసి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తానా చైతన్య స్రవంతి, రోటరీ క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వినికిడి, కంటి పరీక్షలు, కేన్సర్ పరీక్షల శిబిరం, ఆదరణ కుట్టుమిషన్లు, చేయూత స్కాలర్ షిప్ లను పంపిణీ చేయడం జరిగింది. వీ సీతారామ్మోహనరావు జ్ఞాపకార్ధం రోటరీ వైకుంఠ రథాన్ని అందజేయడం జరిగింది. అలాగే మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గుడివాడ పట్టణంలో "ఇదేం ఖర్మ రాష్ట్రానికి" కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య తదితరులు విచ్చేశారు. నెహ్రూచౌక్ సెంటర్ నుండి మున్సిపల్ కాంప్లెక్స్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో ప్రజలను కలిసి ప్రభుత్వ పాలనను అడిగి తెలుసుకున్నారు. పలువురు వ్యాపారులు ప్రభుత్వ వ్యతిరేకతను తెలిపారు. అనంతరం రావి, కొల్లు, కొనకళ్ళ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలతో పాటు వ్యాపారులను కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దోచుకుంటోందన్నారు. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కన్పిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అధికారం తథ్యమన్నారు. ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ముళ్ళపూడి రమేష్ చౌదరి, కంచర్ల సుధాకర్, పోలాసి ఉమామహేశ్వరరావు, ఆర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

# 23 న కె ఎల్ యూనివర్సిటీ స్నాతకోత్సవం

## - ముఖ్య అతిథిగా శాస్త్ర సాంకేతిక విభాగం కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్




**(వి న్యూస్ విజయవాడ) :** కె ఎల్ యూనివర్సిటీ 12వ స్నాతకోత్సవాన్ని ఈ నెల 23వ తేదీ నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సారథివర్మ తెలిపారు. స్నాతకోత్సవం ఏర్పాట్లపై నగరంలోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక విభాగం కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్నాతకోపన్యాసం చేస్తారని చెప్పారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ గురువు రవిశంకర్, డెలాయిట్ కన్సల్టింగ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కామేష్ ముళ్ళపూడి, చలనచిత్ర పరిశ్రమ సంగీత దర్శకులు కోటి స్నాతకోత్సవంలో అతిథులుగా పాల్గొని మాట్లాడతారని అన్నారు. 2021 – 22 విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్, అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు, వివిధ కోర్సులలో పి. హెచ్. డి పూర్తి చేసుకున్న విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. అత్యుత్తమ మార్కులతో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బంగారు, వెండి, కాంశ్య పతకాలను అందించనునట్లు సారథివర్మ తెలిపారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ స్నాతకోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు చెప్పారు. స్నాతకోత్సవం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని మొత్తం 3 వేల 694 మంది విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేస్తున్నామని, డిగ్రీలను పొందే విద్యార్థులు కార్యక్రమానికి గంట ముందే వచ్చి రిజిస్టర్ చేసుకోవాలని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిస్తుతులకు అనుగుణంగానే విద్యార్థులకు ఉపయుక్తమైన సృజనాత్మక విద్యను అందిస్తున్నట్లు చెప్పారు.సమావేశంలో యూనివర్సిటీ డీన్ డాక్టర్ కిషోర్ బాబు, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

# కృష్ణాజిల్లా లక్ష్మీపురం పంచాయతీ కార్యదర్శి వి. రంగారావు నిర్బంధ పదవీ విరమణ



Andhra Pradesh Lokayutka Justice P. Lakshman Reddy Garu

**(వి న్యూస్ ఉయ్యూరు) :** రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణ రెడ్డి ఆదేశాల మేరకు కృష్ణా జిల్లా చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ కార్యదర్శి వి.రంగారావు ను నిర్బంధ పదవి విరమణ ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కోన శశిధర్ గత ఏడు సంవత్సరాలుగా సాగిన విచారణ అనంతరం ఉత్తర్వులు జారీ చేశారని, సామాజిక కార్యకర్త జంపాల శ్రీనివాస్ గౌడ్ ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ రూల్స్ 1991 రూల్ 9 ప్రకారం ప్రకారం అవనిగడ్డ పంచాయతీ కార్యదర్శి వి.రంగారావు రికార్డులు ట్యాంపరింగ్ చేశారని రుజువైనందున రూల్ నెంబర్9 ప్రకారం ట్యాంపరింగ్ చేసినట్లు రుజువైనందున మేజర్ పనిష్మెంట్ గా నిర్బంధ ఉద్యోగా విరమణ ఉత్తర్వులను పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కోన శశిధర్ జారీ చేసినట్లు జంపాల శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు .2015 నవంబర్ నెలలో జనన నమోదు రిజిస్టార్ తారుమారు చేసి కళ్లేపల్లిశివతేజ కళ్లేపల్లి సాయిచరణ్ లకు జనన ధ్రువీకరణ పత్రములు అప్పుడు పంచాయతీ కార్యదర్శి వి.రంగారావు శానిటరి ఇన్స్పెక్టర్ కే .సుధాకర్ జారీ చేయడం జరిగిందని ఈ విషయమై అప్పుడు కలెక్టర్ అహ్మద్ బాబు లోకాయుక్త జస్టిస్ సుభాషిని రెడ్డికి సామాజిక కార్యకర్త జంపాల శ్రీనివాసరావు గౌడ్ ఫిర్యాదు చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రస్తుతం లక్ష్మీపురం గ్రామపంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న వి.రంగారావును నిర్బంధ పదవి విరమణ ఆదేశాలు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలియజేశారు.


## V స్మార్ట్ యాడ్స్

**Insurance**
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

**మస్కిటో డోర్స్&విండోస్**
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

ఆర్గానిక్ తేనె సెల్: 7981850205



ఆర్గానిక్ తేనె మచిలీపట్నంలో... ఆర్గానిక్ తేనె కోసం సంప్రదించండి: 7981850205

శ్రీ శివరామకృష్ణ జ్యోతిష్యాలయము శంకర మఠం ప్రక్కన, గొడుగుపేట, మచిలీపట్నం. జాతక పరిశీలన చేసి వివాహ, ఉద్యోగ, వ్యాపార, సంతాన తదితర విషయాల్లో దోషాలకు పరిహారాలు సూచింపబడును. వివాహ పొంతన పరిశీలింపబడును. సుముహూర్త నిర్ణయం చేయబడును. సంప్రదించండి : 96407 54054-91828 17435

**LOANS**
HOME LOANS BUSINESS LOANS... PLEASE CONTACT: 9399936609

**తక్కువధరకే ప్రకటనలు**
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

SRI ANJANEYA TRADERS శ్రీ ఆంజనేయ ట్రేడర్స్ మచిలీపట్నం SS PUNCTURE OIL



ANTI PUNCTURE OIL యాంటీ పంచర్ లిక్విడ్ మీ వాహనం ఏదైనా ఎటువంటి టైర్ అయినా • టైర్ పంచర్ అవ్వడం • టైర్ వేడెక్కి పగిలిపోవడం • టైర్ అరిగిపోవడం ఇలాంటి సమస్యలన్నిటికి చెక్ పెట్టండి యస్. యస్. సిలెంట్ పంచర్ ఆయిల్ (యాంటీ పంచర్ లిక్విడ్) BEL COMPANY Back side, Edepalli, Machilipatnam - 521001 Ph : 8555963793, 8143143422

రత్నం కంప్యూటర్స్ వేసవి ప్రత్యేక కంప్యూటర్ కోర్సులు 20సం॥ల అనుభవం గల కంప్యూటర్ శిక్షణ సంస్థ. డైరెక్టర్ చే నడపబడు సంస్థ. మావద్ద ప్రత్యేక శ్రద్ధతో కంప్యూటర్ కోర్సులు నేర్పబడును. M.S. OFFICE D.T.P., TALLY.ERP9., INTERNET - CONCEPTS HARD WARE ఉదయం8గం॥ల నుండి రాత్రి 8 గం॥ల వరకు పిల్లలకు ప్రత్యేక బ్యాచ్‌లు కలవు. కంప్యూటర్ హార్డ్‌వేర్ చేయబడును. నేర్పబడును రత్నంకంప్యూటర్స్ జవ్వారుపేట, వాణిహాస్పటల్ ఎదురుగా.మచిలీపట్నం. సంప్రదించండి: 9885789811

**వి స్మార్ట్ యాడ్స్** కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్.. సంప్రదించండి 9848667347

**LOANS**
BUSINESS LOANS MORTIGAGE LOANS CONTACT: 9491624334

**LOANS**
పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ అన్ని రకాలలోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. వడ్డీ 50 పైసలు. 1 లక్ష నుంచి 50లక్షల వరకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్రదించండి: 7095129660

**అమ్మబడును**
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం

**వంట మనిషి కావలెను**
మచిలీపట్నం జల్దువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను. (నాన్‌వెజ్) సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల) సెల్:7032931205

మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు సదవకాశం వాటర్ సర్వీసింగ్ & ఇంజన్ ఆయిల్ (జనరల్ సర్వీస్‌తో) కేవలం రూ. 449/-లకే బైక్ జాబ్ కార్డు ఇవ్వబడుతుంది. ప్రతి ఒక్కరు ఈ అవకాశమును వినియోగించుకోవలసినదిగా మనవి. నందిని ఆటోమొబైల్ సెల్ : 7396 7396 79 నవరంగ్ ఆటో కన్సల్టెన్సీ లక్ష్మీటాకీస్ సెంటర్, డి-మార్టు రోడ్, మచిలీపట్నం - 521 002. సెల్ : 9848520822



# ఎంపి కార్యాలయం ముందు ఫ్లెక్సీ చించివేత

-ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపి అనుయాయులు
-నిందితుడ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు
-వ్యక్తిగత తగాదాలే అంటున్న పోలీసులు
-ఎమ్మెల్యే తనయుడి అనుచరుడే నిందితుడు?

అదీ సంగతి!!!



**(విన్యూస్-మచిలీపట్నం):** జిల్లా కేంద్రం మచిలీపట్నంలో అధికారపార్టీ వైకాపాలో వర్గ పోరు వీధికెక్కింది. పక్క పార్టీల వారి బ్యానర్లు చించేయడం, తగలపెట్టడం గతంలో చూశాం. కాని మచిలీపట్నంలో అధికార పార్టీకి చెందిన వారే ఒకరికొకరి బ్యానర్లు ఫ్లెక్సీలు చించేసుకోవడం గమనార్హం. ఎంపి వర్సెస్ ఎమ్మెల్యేగా అధికార పార్టీలో వర్గాలు ఉన్న సంగతి బహిరంగ రహస్యమే. ఇప్పటి వరకు ఎవరికి వారు పరోక్షంగా పత్రికా సమావేశాలకే పరిమితమై విమర్శలు, ఎత్తిపోడుపులు వంటి చేష్టలు చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఫ్లెక్సీలు చించేసుకునే వరకు రావడంతో రానున్న కాలంలో ఈ పరిణామాలు ఏ దశకు చేరుకుంటాయోననే భయం వైకాపా సీనియర్ నాయకులలో ఉంది.

**బలోపేతం అవుతున్న ఎంపి వర్గం**

గత కొన్ని రోజులుగా చడీ చప్పుడు లేకుండా ఎంపి వర్గం బలం పుంజుకునే పనిలోపడింది. ఎమ్మెల్యే ఏ రీతిలో కవ్వించినా వారు బలం పెంచుకునే పనిలో నిమగ్నమయ్యారు. 21వ తేదీన సిఎంతో మచిలీపట్నం పోర్టు పనులు ప్రారంభించేలా చూస్తానని ఎంపి బాలశౌరి పత్రికాసమావేశంలో ప్రకటించిన నాటి నుంచి ఇరువర్గాల మధ్య ఎత్తుకు పై ఎత్తులు నడుస్తున్నాయి. పోటాపోటీ ప్రెస్‌మీట్లు కూడా జరిగిన సంగతి తెలిసిందే. ఎట్టకేలకు 21వ తేదీ సిఎం జన్మదినోత్సవం రోజు పోర్టు పనులు ఆరంభించకుండా చేయడంలో ఎమ్మెల్యే వర్గం విజయం సాధించిదనే ఆనందంలో వారు ఉండగా గత కొన్ని రోజులుగా ఎమ్మెల్యే వర్గం నుంచి ఒకొక్కరూ ఎంపి వర్గం వైపు మళ్లుతున్నారు. తాజాగా లోకల్ శ్రీను కూడా ఎంపి వర్గం వైపు వెళ్లారు. లోకల్ శ్రీను వెళ్లడంతో మర్రి చెట్టు ఆకులు రాలతాయి చెట్టుకు ఏం కావన్న నాయకులే లోకల్ శ్రీను కట్టిన ఫ్లెక్సీలను చించేయించడంలో గల ఆంతర్యం ఏమిటనే వారు ఉన్నారు. ఇకపై ఎవరు అటు వైపు వెళ్లకుండా ఉండేలా అందరికీ భయం చెప్పేరీతిలోనే ఆ ఫ్లెక్సీలను చించివేయించారనే వాదనలూ ఉన్నాయి.

**ఆందోళన వ్యక్తం చేసిన ఎంపి వర్గీయులు**

ఎంపి కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ చించివేసిన ఘటనపై ఎంపి వర్గీయులు మాదివాడ రాము, రొండి కృష్ణయాదవ్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పోలీసులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని, నిందితుడ్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు వెంటనే స్పందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి లంకె రమేష్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అయితే లోకల్ శ్రీనుతో తనకు గల వ్యక్తిగత వైరంతోనే ఆ ఫ్లెక్సీని చించానని చెప్పడని చిలకలపూడి పోలీసులు చెబుతున్నారు. అయితే పోలీసులు అరెస్టు చేసిన వ్యక్తి ఎమ్మెల్యే తనయుడు కిట్టు అనుచరుడని ఎంపి వర్గీయులు పేర్కొంటున్నారు. కావాలనే తమ ఫ్లెక్సీని చింపించారని వారుఆరోపిస్తున్నారు. ఇక చూడాలి ఈ వివాదం ఎటువైపు దారితీస్తుందో..!

**అది సంగతి...ఫ్లెక్సీ చించివేత వెనుక కథ!!**















Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279